

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు 8


## అకాల వర్షాలతో అన్నదాతలు

# ఆగమాగం



- నేలకొరిగిన పంటలు
- కళ్లాల్లో తడిసిన ధాన్యం
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనా సరిగా జరగని కొనుగోళ్లు



మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:

**అకాల వర్షాలు అన్నదాతలకు తీవ్ర నష్టం వాటిల్లింది. జిల్లాలో సరిగ్గా పంటలు చేతికొచ్చే సమయంలోనే వానలు కురియడంతో చేతికొచ్చే పంట నేలకొరిగింది. కోతలై కళ్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. కొనుగోలు కేంద్రాలు కొన్నిచోట్ల ప్రారంభమైనప్పటికి సరిగా కొనుగోళ్లు జరగడం లేదు.**

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ త్వరత్వరగా కాంటాలు ప్రారంభం కాక పోవడంతో కళ్ళల్లో దాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. దీంతో అన్నదాతలు ఆగమాగం అయ్యారు. జిల్లాలో రెండు రోజులుగా పలు మండలాల్లో కురుస్తున్న తుఫాన్ వర్షాలతో వరి, పత్తి పంటలను సాగు చేసినా రైతులకు కంటిమీద కొనుక్కు లేకుండా చేస్తున్నాయి. వర్షాలతో పాటు ఈదురు గాలులు వస్తుండడంతో చేతికొచ్చిన వరి పంటలు నేలబారాయి. జిల్లాలోని నల్గొండ, కనగల్, తిప్పర్తి ,కట్టంగూర్, నార్కట్పల్లి మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున వరి ధాన్యం వస్తుంది. ఆయకట్టు ప్రాంతాల నుంచి మిర్యాలగూడ మిల్లులకు దాన్యం వస్తుంది. ధాన్యం కొనుగోలులో గ్రేడ్-1 ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ. 2,389 ఉండగా ప్రస్తుతం మిల్ పాయింట్లు వద్ద కనిష్టంగా 2,200 నుంచి గరిష్టంగా రూ. 2,450వరకు చెల్లిస్తున్నారు. తేమశాతం ఎక్కువగా ఉండడం పచ్చి ధాన్యమే కొనుగోలు చేస్తుండడంతో ధర తగ్గించిన రైతులు మిల్లు పాయింట్ల వద్దే విక్రయిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం వర్షంలో తడిసి ముద్దవడంతో కొనుగోలు చేయడం లేదని అన్నదాతల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా జిల్లాలో పత్తి పంట వేసిన రైతులు కూడా వర్షానికి పత్తి రాలడంతో పాటు, నల్ల బూజు రావడంతో అన్నదాతలకు గిట్టుబాటు కావడం లేదు. జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ము కుందామని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులు పకృతి ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్లో కొనుగోలు కేంద్రాల్లో వర్షపునీరు చేరుకొని దాన్యం తడవడంతో అధికారులు కొను గోలు చేయడం లేదు దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షానికి దాన్యం తడవకుండా దాన్యం రాశులపై కవర్లు కప్పిన కింద నుండి నీరు రావడంతో వరదనీటితో వడ్లు తడిసి ముద్ద అవుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నేలబారిన వరి పంటలు, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం, ఎడతెరిపి లేకుండా జల్లులు రావడంతో తేమ ఎఫెకట్ తో కొనుగోలు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీసీల కోసమే బహుజన రథయాత్ర

### బహుజన రాజ్యాధికారమే నా లక్ష్యం

**యువత రాజకీయాల్లోకి రావాలి**
**బహుజనులను ఒకే వేదిక మీదికి తీసుకురావడమే నా లక్ష్యం**
**రాష్ట్రీయ లోకల్ దళ్ అధ్యక్షుడు:కపిలవాయి దిలీప్ కుమార్**

నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:



బీసీల రాజ్యాధికారం కోసం ఈ రథయాత్రను చేపడుతు న్నట్లు రాష్ట్రీయ లోకల్దళ్ అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్తెలిపారు. బీసీలచైతన్య యాత్రలో యువకులలో చైతన్యం నింపి రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించే విధంగా అన్ని బహుజన వర్గాలు ఒకే వేదిక పైకి తీసుక వస్తామనా న్రు. తీసుకొస్తామన్నారు. 90 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీలు ఒకే తెర మీదకి రావాలని పిలుపునిచ్చారు. బీసీలంతా రానున్న ఎన్నికల్లో కార్యోన్ముఖులై బహుజనలో గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు .పోరాడి సాధించుకున్న తెలంగాణ లో సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామన్నారు. ఇంకా అగ్రవర్ణాల బానిసత్వంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ బహుజన వర్గాలు అణగారిపోతున్నారన్నారు. బీసీల చైతన్య రథయాత్ర జోగులాంబ లో ప్రారంభమైందని,ఆదివారం నల్లగొండ నుంచి,సూర్యాపేట జిల్లా మీదుగా కోదాడ,సత్తుపల్లి మీదుగా ఖమ్మం జిల్లా చేరుకోవడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి బహుజన వర్గాల్లో మన ఓటు విలువ,మనకు దక్కాల్సిన హక్కులపై అవగాహన కల్పిస్తానన్నారు. మనం సామాజిక తెలంగాణ ఎందుకుసాధించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ బానిసత్వంలో ఎస్సీ,ఎస్టీ బీసీ వర్గాలు ఉన్నాయని,రానున్న (మిగతా 2వ పేజీలో)


## యాదగిరిగుట్టలో భక్తజన సందోహం

**ఆలయంలో విశేష పూజలు**
**సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు**

యాదగిరి కొండ, మేజర్ న్యూస్.

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి ఆలయానికి విచ్చేశారు భక్తులు..దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నిత్యా కల్యాణం,లడ్డు ప్రసాదం కౌంటర్లు,సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద కల్యాణ కట్ట,పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి నెలకొంది. కార్తీక మాసం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. కార్తీక దీపారాధన చేసుకుంటున్నారు.





# అప్పు ఎగవేత కోసమే బ్లాక్‌మెయిలింగ్

**ఆలేరు, మేజర్ న్యూస్:**
తన వద్ద తీసుకున్న అప్పు ఎగవేయడానికే తప్పుడు ఆరోపణలు చేసి బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆలేరు పట్టణానికి చెందిన దడిగే రమేష్ అన్నారు.ఆదివారం స్థానిక రహదారి భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణానికి చెందిన బిర్రు లక్ష్మీపతి దంపతులు తమ కుటుంబ అవసరాల నిమిత్తం తన వద్ద డబ్బులు అప్పుగా తీసుకున్నారని తెలిపారు.అప్పు తీసుకునే సమయంలో రుణపత్రాలు,చెక్కులు కూడా రాయించి ఇచ్చారని,గడువు ముగిసిన తరువాత అప్పు వసూలు చేయడానికి ప్రయత్నించగా,డబ్బులు తిరిగి చెల్లించకుండా తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని రమేష్ తెలిపారు.తన వద్ద తీసుకున్న అప్పును ఎగవేయడానికి బిర్రు లక్ష్మీపతి దంపతుల వెనుక కొంతమంది వ్యక్తులు ఉన్నారని,వారు నాపై కుట్ర పన్ని తాను చేసిన సాయం నెగటివ్‌గా చూపిస్తూ పరువు నష్టం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.తాను ఇచ్చిన డబ్బుల విషయమై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని,అలాగే తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తానని రమేష్ స్పష్టం



చేశారు.నా ఎదుగుదల చూసి ఓర్వలేని కొంతమంది తెరవెనుక కుట్రలు పన్ని బిర్రు లక్ష్మీపతిని వాడుకుంటున్నారనీ,నేను ఇచ్చిన రుణానికి సంబంధించిన పత్రాలు,చెక్కులు,ఆధారాలు అన్ని నా వద్ద ఉన్నాయనీ,ఈ అంశంపై చట్టబద్ధంగా గౌరవ కోర్టును ఆశ్రయిస్తాను అని తెలిపారు.

## జూకంటి కిష్టయ్యకు నివాళులు

**ఆలేరు,మేజర్ న్యూస్:**



ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సేవలందిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జూకంటి కిష్టయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కిష్టయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి బాధను పంచుకున్నారు. కిష్టయ్య అంత్యక్రియల కోసం ఎమ్మెల్యే అయిలయ్య ఆర్థిక సహాయం అందజేశారు .కిష్టయ్య పార్టీకి దీర్ఘకాలం సేవలందించిన నాయకుడని ఎమ్మెల్యే అన్నారు.

## ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన సభ్యులు

**ఆలేరు,మేజర్ న్యూస్:**




ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ ఆవరణలో కేంద్ర ప్రభుత్వ పథకాలలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం రెండవ విడతగా నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ రకాల పూలు,కాయల మొక్కలు సుమారు 75 రకాల మొక్కలు నాటడం జరిగింది.కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ మొక్కల ద్వారానే ప్రాణవాయువు అభివృద్ధి చెంది వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందనీ,ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి గుర్తుగా ఒక మొక్కను నాటితేనే ఇంటింట చెట్టు ఊరంతా వనంగా మారి మన పరిసరాలు సుందరంగా మారతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు జిల్లా గౌరవ అధ్యక్షులు మంద సోమరాజు ,కాంగ్రెస్ నాయకులు ఎం.డి. ఎజాజ్, బజరంగ్ యూత్ అధ్యక్షులు సీసా శివ స్వామి, ఫ్రెండ్స్ క్లబ్ సహాయ కార్యదర్శి పూల చంద్రకుమార్, పూల సూర్యకుమార్, యాట సందీప్, రాహుల్, వ్యాయామ ఉపాధ్యాయులు ఈశ్వర, శివ, కర్ణాకర్, వాసు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## బీసీల కోసమే బహుజన రథయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

రోజుల్లో బహుజన నాయకత్వం బలపడాలన్నారు.నేను రాజకీయాల్లో పోటీ చేయను,బహుజనులకు దక్కాల్సిన వాటా కోసం పోరాడుతా,ఏ ప్రభుత్వము ఇప్పటివరకు 100 శాతం బీసీలకు న్యాయం చేయలేదన్నారు.ఇంకా బానిసత్వంలోనే ఉన్నాం.ఇంకా జెండాలు మోసుడేనా మన పని.1974 నుండి అనేక సందర్భాలలో బీసీ వర్గాలు పోరాటం చేస్తున్న నేటికీ న్యాయం జరగలేదు.బీసీలకుఅధికారంలో వాటా లేకుండా పోయింది,కొంత ఉన్న నామమాత్రంగానే ఉంటున్నారు.అగ్రవర్ణాలే పరిపాలిస్తున్నారు. నేను అగ్రవర్ణమైన ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీల కోసం పనిచేస్తా,నేను ఎలక్షన్లో పోటీ చేయను .బీసీ వర్గాలను ఏకం చేసేందుకు ఈ రథయాత్ర బీసీ ఓట్లు చీలకుండా బహుజనుల్లో చైతన్యం నింపడమే ఈ రథయాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.జేఏసీల పేరుతో దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన,గత పాలనలో ఒకే కుటుంబంలో ఐదుగురుంటే,ఈ ప్రభుత్వంలో ఊరికి ఐదుగురు తయారయ్యారన్నారు.యువత ముందుకు వచ్చి పరిపాలన బాధ్యతలు చేపట్టాలి.మీరందరూ ఆశీర్వదించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ సర్పంచ్

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని సింగారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల సమయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల నాకు గౌరవం ఉంది,కానీ ప్రస్తుతం నా వ్యక్తిగత పనులు, కుటుంబ బాధ్యతల దృష్ట్యా రాజకీయాలకు సమయాన్ని కేటాయించలేకపోతున్నాననీ, పార్టీకి రాజీనామా చేస్తున్నాను అని తెలిపారు.

## సిఐటియు మండల కన్వీనర్ గా తుర్కపల్లి సురేందర్

**వలిగొండ, మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని దేవి శ్రీ ఫంక్షన్ హాల్ సిఐటియు 11వ మండల మహాసభలో మండల కన్వీనర్ గా తుర్కపల్లి సురేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న సంఘటిత రంగ కార్మికుల కు ఎలాంటి సమస్యలు వచ్చిన కార్మికులకు అండదండగా ఉండి కార్మికుల సమస్యల పరిష్కరించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేదిక ల ద్వారా సభల ద్వారా అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి రాగానే వాగ్దానాలు గాలికి వదిలేస్తున్నాయని అని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు కార్మికుల పక్షానా పోరాటాలు నిర్వహిస్తాన ని హామీ ఇచ్చారు.

## చెస్ పోటీలకు ఎంపికైన మునగాల వాసి

**మునగాల, మేజర్ న్యూస్:**



జిల్లా స్థాయిలో చదరంగం క్రీడాకారుల ఎంపిక పోటీలు, ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికకు మునగాల మండల కేంద్రానికి చెందిన, తేజ విద్యాలయ కొమరబండ విద్యార్థి పోటీల్లో పాల్గొని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పోటీలకు అండర్ 17 బాలుర విభాగంలో శ్రీహర్ష (8వ తరగతి) ఎంపికయ్యాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో జరిగే పోటీలలలో పాల్గొనే అవకాశం లభించింది. శ్రీ హర్షని ప్రిన్సిపాల్ రమాదేవి, చెస్ మాస్టర్ నర్సింహారావు , చెస్ కోచ్ అనిల్ కుమార్ ఉపాధ్యాయులు, మునగాల గ్రామ పెద్దలు, నల్లపాటి శ్రీనివాస్ అభినందించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని వంకమామిడి గ్రామానికి చెందిన ఎస్.కె సాబేర్ ఆర్థిక ఇబ్బందులతో ఇందిరమ్మ గృహ నిర్మాణం మధ్యలో ఆపేయడంతో సామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామ మధుసూదన్ రెడ్డి రూ.10,000 ల ఆర్థిక సహాయాన్ని ఆదివారము వారికి అందజేశారు .ఈ కార్యక్రమం లోపిఏసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ బోడిగె శంకరయ్య, జింక జంగయ్య, మచ్చ కృష్ణ, ఉడుతల శేఖర్, కాసుల బాలరాజు, చెక్క వెంకటేశం, ఐరుకు పెంటయ్య, చుక్క యాదయ్య, మునుకుంట్ల ధనరాజ్, చెక్క జంగయ్య, బొడిగె శివ కుమార్, కుంభం లింగస్వామి, యనమల్ల యాదగిరి, చుక్క రమేష్, చెక్క లింగస్వామి, నకిరేకంటి నరసింహ, వద్దేపల్లి కిరణ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కష్టాల్లో వైద్య విద్యార్థులు .. దాతల సహాయం కోసం ఎదురుచూపులు

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మునుగోడు మండలం ఇప్పర్తిగ్రామానికి చెందిన దోటి కుటుంబానికి చెందిన సోదర సోదరి చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయినా, విద్య పట్ల ఆసక్తితో కష్టాలను జయిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, తమ స్వయంకృషితో వైద్య విద్యను అభ్యసిస్తు న్నారు. దోటి శ్రీలత ప్రస్తుతం జెఎస్ పిఎస్ హోమియోపతి మెడికల్ కాలేజ్, రామంతాపూర్ లో 4 బిహెచ్ఎంఎస్ చదువుతోంది. ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు పూర్తి చేసి, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కస్తూరిబా గాంధీ బాలికా పాఠశాల, మునుగోడు లో చదివింది. అనంతరం ప్రజ్ఞపూర్‌లోని మహాత్మా జ్యోతి రావు పూలే జూనియర్ కాలేజ్ లో ఇంటర్ పూర్తిచేసి వైద్య రంగం వైపు అడుగుపెట్టింది.ఆమె సోదరుడు దోటి అజయ్ కుమార్ కూడా ప్రస్తుతం బిపిటి ( బ్యాచ్లర్ ఆఫ్ ఫిజియోథెరపీ) యశోద కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ గౌడెల్లి,మేడ్చల్ జిల్లాలో చదువుతున్నాడు. ఇతను 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పలివెల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదివి, ఇంటర్‌ను మహాత్మా జ్యోతి రావు పూలే కాలేజ్ లో పూర్తి చేశాడు.వీరిద్దరి తల్లిదండ్రులు దోటి సైదులు, తల్లి దోటి సువర్ణ ఇద్దరూ దాదాపు 15 సంవత్సరాల క్రితం మరణించారు. ఆ తర్వాత ఇద్దరు మొక్కవోని దీక్షతో బంధువుల సహాయంతో చదువు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం చదువుకు కావాల్సిన ఫీజులు, వసతి, పుస్తకాలు, ఇతర అవసరాల కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్రామస్తులు, స్నేహితులు వీరి కృషిని ప్రశంసిస్తూ ఇలాంటి ప్రతిభావంతులైన పిల్లలకు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరుతున్నారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా వీరి పరిస్థితిని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.దోటి శ్రీలత, అజయ్ కుమార్ లు కష్టాల్లోనూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్న విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ ఇద్దరి చదువుకు దాతలు చేయు చిన్న సహాయం, వారి భవిష్యత్తుకు పెద్ద బలం అవుతుందనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**డిండి, మేజర్ న్యూస్ :**



డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981- 82 సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థిని ,విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యంలో ఒకచోట చదువుకున్న వారంతా నాలుగున్నర దశాబ్దాల అనంతరం ఒకే చోట కలుసుకునే కార్యక్రమం నాడు తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలు మామిడి చెట్లు, చింత చెట్లు ఎక్కి కాయలు కోయడం చిలిపిచేష్టలను ప్రశ్నించిన ఉపాధ్యాయులు తమ చిలిపి చేష్టలను ప్రశ్నించిన తీరు సవరించిన మార్గం అన్ని విషయాలను బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమ తోటి స్నేహితులు మరణించిన ఎనిమిది మందితో పాటు ఉపాధ్యాయులకు సంతాపం తెలిపి సమావేశం ప్రారంభించారు. నాటి గురువులు జగపతిరావు మాలతమ్మలను ఘనంగా శాలువాలతో సన్మానించి ఆనాడు తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఒకే చోట భోజనాలు చేసి ఒకరికొకరు గుర్తులుగా సెల్ఫీలు ,ఫోటోలు తీసుకున్నారు .ఈ కార్యక్రమంలో సెక్రటేరియట్ అదనపు కార్యదర్శిగా పదవి విరమణ చేసిన మాధవరం నరేందర్ రావు తో పాటు ఆర్గనైజర్లు బిక్కుమల్ల శ్రీనివాసులు, గుమ్మడవల్లి శ్రీనివాస్, జూలూరు నగేష్, శ్రీరామదాసు మధుసూదనాచారి, తో పాటు పానుగంటి లక్ష్మీనరసింహ, రాజేందర్ రెడ్డి, శ్రీనివాసులు, సభావట్ రాములు, ఏసోబు, తిరుపతయ్య, రాజేశ్వరి, అరుణమ్మ, విజయమ్మ, తదితరులు ఉన్నారు అనంతరం కార్యక్రమం ఏర్పాటులో కీలక భూమిక వహించిన మాధవరం నరేంద్రరావును పదవీ విరమణ పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ గుర్తింపుగా మెమొంటోలు బహూకరించారు. దాదాపు 35 మంది పాల్గొన్నారు.

## జిట్టొని కుంట మంచినీటి బావికి రింగులు వేయించాలి

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



కలుషిత నీటితో ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉన్నందున జిట్టొని కుంట మంచినీటి బావికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవచూపి రింగులు వేయించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. ఆదివారం సిపిఎం పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నీరు కలుషితం అవుతున్న జిట్టొనికుంట బావివద్ద నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పాలడుగు గ్రామానికి మంచినీటి కోసం జిట్టొని కుంట కు సమీపంలో మంచినీటి బావి ఉండటంతో వర్షాలు వచ్చినప్పుడు కుంట నిండి కలుషిత మూసీనీరు బావిలోకి చేరుతుందని,గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పల్లెనిద్రలో భాగంగా పాలడుగు గ్రామానికి వచ్చిన సందర్భంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు సమస్యను విన్నవించగా సభలోనే రింగులు వేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కాని ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకెళ్లిన బావికి రింగులు వేయించడంలో విఫలం అయ్యారని విమర్శించారు. కలుషిత మూసి నీటితో ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉన్నందున ప్రస్తుత ఎమ్మెల్యే మందుల సామేల్ చొరవచూపి జిట్టొనికుంట మంచినీటి బావికి రింగులు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, నాయకులు దడిపల్లి సైదులు, వద్దేపల్లి లక్ష్మణ్,విజయందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆర్కె హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



పట్టణ కేంద్రంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ వారు నిర్వహించు పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా 125వ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బీబీనగర్ మండలం అన్నం పట్ల గ్రామం నందు చావా ఫౌండేషన్ మరియు కోట ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఎస్సై విజయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు శ్రీ ఆర్కే హాస్పిటల్ అధినేత జాతీయ వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ చావా రాజకుమార్ గ్రామ ప్రజలకు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సమయానుగుణంగా చిన్న చిన్న వైద్య పరీక్షలు నిర్వహించడం వలన రానున్న కాలంలో రాబోయే పెద్ద పెద్ద రోగాలను నివారించు కోగలమని దానికి అనుగుణంగా ప్రజలందరూ కూడా జనరల్ టెస్టులను ఎప్పటికప్పుడు చేయించుకుని ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన లేక, చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల అనుకొని పరిస్థితులలో కుటుంబ సభ్యులను కోల్పోతున్నారని దాని వలన పూర్తి కుటుంబం చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని దీని దృష్టిలో ఉంచుకొని ప్రతి మూడు నుండి ఆరు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవడం చాలా మంచిదని గ్రామ ప్రజల కోసం వారి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం కోసం ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించి కృషి చేస్తున్నందుకు డాక్టర్ చావా రాజ్ కుమార్ ని ,వారి బృందాన్ని ఈ సందర్భంగా విజయ అభినందించారు. ఈ వైద్య శిబిరంలో బిపి షుగర్ న్యూరోపతి బిఎండి మొదలగు పరీక్షలు 150 మందికి పైగా ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన వట్టికోటి శేఖర్

**మునుగోడు,మేజర్ న్యూస్:**



మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన మేకల నరసింహ నవ్య దంపతుల కూతుర్ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం కొంపల్లిలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మిరియాల మల్లయ్య,జాల జంగయ్య (జగన్),బైకని రసూల్ కృష్ణ,వట్టికోటి లోకేష్,కొండూరి సత్తయ్య, నల్లవెల్లి కిష్టయ్య, పోలోజ మారయ్య, కర్నాటి వెంకటేష్, జాజుల వెంకటేష్, కనకల లింగస్వామి, కందుల గణేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యరగాని నాగన్న త్వరగా కోలుకోవాలని పూజలు

**హుజూర్నగర్ టౌన్ మేజర్ న్యూస్:**



హుజూర్నగర్ పట్టణంలోని ముత్యాలమ్మ పోచమ్మ తల్లి గుడిలో చింతకాయల రాము ఆధ్వర్యంలో పూజలు నిర్వహించినారు మాజీ కౌన్సిలర్ రంగమ్మ చింతకాయల రాము అమ్మవారికి నిమ్మకాయ దండలతో పూలమాలలతో కొబ్బరికాయ కొట్టి నాగన్న ఆరోగ్యం బాగుండాలని త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐ ఎన్ టి యు సి నాయకుడు టైల్స్ మేస్త్రి భూపతి శ్రీను, చిలక రాజు సైదులు, భూపతి సిద్దు, ఏ రామారావు, మేస్త్రి ఎల్లయ్య, గోపి, పిట్టల ఉప్పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## క్లాసిఫైడ్

### పేరు మార్పిడి



ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నేను అడ్డ గూడూరు మండలం వెల్దేవిగ్రామానికి చెందిన నిమ్మల కుమార స్వామిని తండ్రి మల్లయ్య ఈరోజు నుండి నాయొక్క పేరును నిమ్మల అరవింద్ దేవ్ అనే పేరుగా మార్పు కోవడం జరిగింది ఇది గమనించగలరు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

## తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
## ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి
## ప్రభుత్వం విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**

ప్రకృతి వైపరీత్యాల వల్ల వర్షాలు పడుతుండడంతో ఆ వర్షాలకు వరి ధాన్యాలు తడిచిన రైతులు ఎవరు కూడా ఆ ధైర్య పడవద్దని వర్షంలో తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,ధీమా వ్యక్తం చేశారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రైతులకు సూచించారు.ఆదివారం తుర్కపల్లి మండలం తీర్మాలపూరం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.నాణ్యమైన వడ్లను అమ్మి సరసమైన ధరను పొందాలని



అన్నారు.దాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా నిర్వాహకులు అధికారులు చూడాలని అన్నారు.ప్రభుత్వం రైతుల ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి వేమిరెడ్డి బ్రదర్స్ ఒక్కటవ్వడం హర్షణీయం

**మునుగోడు,మేజర్ న్యూస్:**

గ్రామాభివృద్ధికి వేమిరెడ్డి బ్రదర్స్ ఒక్కటవ్వడం హర్షణీయం అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మును గోడు మండల అధ్యక్షుడు గాదేపాక అంజయ్య అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ మునుగోడు మండలం చల్మడ గ్రామానికి చెందిన వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నదమ్ములు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గత 18 సంవత్సరాలుగా గ్రామంలో రెండు వర్గాలుగా ఉండేవారని అన్నారు. దీంతో ఒకే పార్టీలో రెండు వర్గాలుగా ఎవరికి వారు పై చేయి సాధిస్తూ,అను చరులతో కలిసి ఎప్పుడు ఎన్నికల వచ్చిన అన్ని పార్టీల కంటే మెజారిటీ సాధిస్తూ వస్తున్నారన్నారు. దీంతో విషయం తెలుసుకున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కలిసి పోవాలని కోరడంతో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై గ్రామ అభివృద్ధి కోసం ఒక్కటయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారన్నారు.ఇప్పటి నుంచి ఎలాంటి వర్గ విబేధాలు లేవని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవా ్వలని కోరారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసి నడవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.వేమిరెడ్డి బ్రదర్స్ వ్యక్తిగత భేదాలను పక్కనబెట్టి, గ్రామ ఐక్యత కోసం ఒకటవ్వడం సంతోషకరం ఆయన అభినందిం చారు. గ్రామంలో రహదారులు, తాగునీరు, వి ద్యుత్, యువత ఉపాధి వంటి సమస్యల పరిష్కాం –నికి సమిష్టిగా కృషి చేస్తే చల్మడ మోడల్ గ్రామంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



# వైభవంగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠ

**మునగాల,మేజర్ న్యూస్:**



మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారు లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో, శ్రీ శ్రీ హరిహర సూతన్ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గంఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు,విగ్రహ ప్రతిష్ఠలు, నేత్రోన్మీలనము, ప్రాణప్రతిష్ఠ పూర్ణాహు తి చేశారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో మారు మోగింది. మధ్యాహ్నం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు.ఈ కార్యక్రమం లో మునగాల మండల సీనియర్ నాయకులు సుంకరి. అజయ్ కుమార్ , మండల అధ్యక్షుడు తొగరు రమేష్,నాగిరెడ్డి,సత్యం , తొగ రాయి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, దశరథ,రషీద్,వీరు , సుంకర అభిధర్ నాయుడు,చలిగంటి వెంకట్ , కాసాని.మల్లయ్య పాల్గొన్నారు.

# 42% రిజర్వేషన్ కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎలక్షన్ జరపాలి...

**చింతపల్లి, మేజర్ న్యూస్.**



జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో మాల్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డా .చింతపల్లి .శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీలు జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో 9 , ఆర్డినెన్స్ , చట్ట సభల్లో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో చట్టం చేసినటువంటి బిల్లులలో రాష్ట్ర గవర్నర్ , రాష్ట్రపతి వద్ద ఉన్న బిల్లు పై ఆమోద ముద్ర వేసి బీసీలకు రిజర్వేషన్లు విషయంలో న్యాయం చేయాలని ,కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్ విష యంలో బీసీలకి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదగోని. కృష్ణ గౌడ్, గనగోని .అశోక్ యాదవ్, చిట్టిప్రోలు. వెంకటేశ్వర్లు, యువ నాయకులు . కుకుడాల .వినీత్,రాజీవ్ గాంధీ,ఆర్కపల్లి .సాయి ప్రసాద్, బండారు .కృష్ణ, నాగిళ్ల .విజేందర్, తమ్మడగొని .అశోక్ పాల్గొన్నారు.

# రాంమూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ

**మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్**



చలకుర్తి మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రాంమూర్తి యాదవ్ విగ్రహ ఆవిష్కరణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నసీనియర్ నాయకులు మాజీ సి ఎల్ పి నేత కుందూర్ జానారెడ్డి నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూర్ జైవీర్ రెడ్డి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీశంకర్ నాయక్ మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీలత రెడ్డి జన్మదిన వేడుకలు

**మునగాల మేజర్ న్యూస్:**



భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి జన్మ దినం వేడుకలను మునగాల మండలపరిధిలోని బరాకత్ గూడెంలో మునగాల మండల అధ్యక్షులు మైలారి శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రానా బోతుశ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిపనస రమేష్, మండల ఉపాధ్యక్షులు చిలకమర్తి గోవిందచారి,కపిల్ రెడ్డి, ముసుకుల సుధాకర్ భూక్య కపిల్ రెడ్డిపల్లి,సైదులు, స్మృతి,దొంగరి సత్యం,పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**ఆలేరు, మేజర్ న్యూస్ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కట్కూరి అంజయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆదివారం పరామర్శించారు. బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్ టీవీ, మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్య నారాయణ, కొరుటూరి బాల్ రాజు, కట్కూరి సిద్ధులు,గంగాధరి మహేందర్, శరాజీపేట గ్రామ అధ్యక్షుడు శనిగరం రవీందర్, కొల్లూరు గ్రామ అధ్యక్షుడు కట్కూరి రవి, గొలనుకొండ అధ్యక్షుడు కట్కూరి బాలస్వామి, కట్కూరి కృష్ణ మూర్తి, కట్కూరి గోపి, కట్కూరి కరుణాకర్, కట్కూరి అశోక్, కొల్లూరు ఉన్నారు.

# కిరాణం షాపు ప్రారంభం

**ఆలేరు,మేజర్ న్యూస్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవాపురం గ్రామంలో ఉదయ్ కిరాణా అండ్ జనరల్ స్టోర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రకుమ్మరి సంఘంఆలేరు మండల అధ్య క్షుడు గంగదారి సుధీర్ కుమార్ హాజరయ్యా రు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం మీడియా విభాగం సభ్యుడు గంగదారి శ్రావణ్ కుమార్ ,గ్రామ పెద్దలు,యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతులు స్లాట్ మళ్ళీ బుక్ చేసుకోవాలి

### చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కత్తుల రవి

మునుగోడు,మేజర్ న్యూస్:



అకాల వర్షాల వలన పత్తిలో 12 % కన్నా ఎక్కువ తేమ శాతము కలిగి ఉండటం వలన ఈ నెల 27, 28 ,29 వరకు స్లాట్ బుక్ చేసుకున్న రైతులు కాన్సిల్ చేసుకోనీ,పత్తిని అర బెట్టుకొని రైతులు మళ్ళీ స్లాట్ బుక్ చేసుకోవాలని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కత్తుల రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎడత రిపి లేకుండా వర్షాలు కురుస్తున్నం దున రానున్న మూడు రోజులు కూడా వర్షాలు ఉన్నందున వ్యవసాయ మార్కెట్ కమిటీ చండూరు అదీనములో గల నాలుగు మండలాల సమస్త పత్తి రైతు సోదరులకు ముఖ్య సూచనలు చేశా రు.అకాల వర్షాల వలన పత్తిలో తేమ శాతం 12 % కన్నా ఎక్కువ కలిగి ఉండ టం వలన సీసీఐ వారు కొనుగోలు చేయుటకు నిరాకరించుదురని ,అధిక తేమ కలిగిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి రైతులు ఇబ్బంది పడవద్దన్నారు. అనవసర వాహన అద్దె ఛార్జీలు భరించవలసి ఉంటుందన్నారు. కావున రైతు సోదరులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా తదుపరి వాతావరణంనకు అనుగుణ ముగా పత్తిని ఆరపెట్టుకొని స్లాట్స్ బుక్ చేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

మునగాల,మేజర్ న్యూస్:



మునగాల మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారు లో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో, శ్రీ శ్రీ హరిహర సూతన్ అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో ఆదివారం పాల్గొన్న మునగాల మండల కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ కార్యక్రమం లో నల్లపాటి యూవసేన సభ్యులు కాసర్ల సీతాయ్య,అక్కినేపల్లి రవి,గుండు నాగేశ్వరరావు, జెజవాడ గోవర్ధన్,సోమపంగు గోపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఆర్టిస్టు అసోసియేషన్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

రామన్నపేట, మేజర్ న్యూస్:



నవంబర్ 2న యాదాద్రి భువన గిరి జిల్లా ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశాని విజ యవంతం చేయాలని ఆర్టిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షు లు కొల్లూజు సోమ నరసింహ చారి (సుచిత్ర) పిలుపునిచ్చారు. ఆదివారం విలేకరులతో మాట్లా డుతూ రామన్నపేట మండల కేంద్రంలోనిర్వహించే ఈ సమా వేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టిసు లందరూ సకాలంలో సమావే శానికి హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఆర్టిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాల గురించి చర్చించడంతో పాటు అసోసియేషన్ అభివృద్ధికి తీసుకోవలసిన కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక ఉంటుందని ఆయన తెలిపారు. దీంతోపాటు కార్యవర్గంలో మార్పులు, చేర్పులు ఉంటాయని తెలిపారు. ఉదయం 10 గంటలకే సమావేశం ప్రారంభ మవుతుందని, ఆలస్యం చేయకుండా, గైర్హాజరు కాకుండా అందరూ సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

తుర్కపల్లి ,మేజర్ న్యూస్:



గతంలో ఏ ప్రభుత్వం చేయని,పేదవాడి సహకారం కలగానే మిగిలిపోయిం దని, నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు వచ్చాక ప్రతి పేదవాడి కళను ఇందిరమ్మ ఇండ్ల ద్వారా సాకారం చేస్తుందని, ఇది కాంగ్రెస్ పార్టీయొక్క లక్ష్యం అని, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో మార్క సంధ్య వెంకటేష్ ల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడుతూ,... గత ప్రభుత్వంలో పదేళ్లలో పిల్లలతో కిరాయి ఇండ్లలో వానకు, ఎండకు ఎండికష్టాలు అనుభవించామని ఈ ప్రభు త్వంలోఇల్లు కట్టుకోవడం ఆనందంగాఉందని లబ్ధిదారులు ఆనందనికి అవధు లు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను త్వరిత గతిన పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. గృహప్రవేశాలు చేసుకొని పేదోడి సొంతింటి కలను నెరవేర్చుకోవాలని అన్నారు. ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా ముందుకు పోతుందని అన్నారు. అధికారులు చాకచక్యంగా పనిచేస్తూ రాష్ట్రంలోనే ఆలేరు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో ఉంచడం అభినందనీయమని అన్నారు. నూతన వరవడికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన గృహప్రవేశ దారులకు పట్టు వస్త్రాలు, యాట పొట్టేలును అందజేయ డం జరిగిందని అన్నారు. సొంతింటి కల సహకారం చేసుకొని మిగతావారు ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. నియోజక వర్గంలో 3700 ఇండ్లకు గాను 3700 ఇండ్లు నిర్మాణంలో ఉండడం అభినం దనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధనవత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

## నల్లగొండ డీఎస్పీకే శివరాం రెడ్డి

చిట్యాల, మేజర్ న్యూస్ః



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు సిలివేరు చంద్రశేఖర్, కంబాలపల్లి నరేష్ గార్ల జ్ఞాపకార్ధం ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డిఎస్పి కొలను శివరాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలు గా నిలవాలని అన్నారు.ప్రమాద సమయాల్లో ఎంతో మందికి రక్తం అవసరం ఉంటుందని, ఇలాంటి కార్యక్రమాలు ద్వారా అలాంటి వారికి సహాయపడుతుందని అన్నారు .రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి యువజన సంఘం కి అభినంద నలు తెలిపారు. సంఘం అధ్యక్షులు ఐలపురం నరేష్ మాట్లాడుతూ మా సంఘం సభ్యుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందనీ, మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. నల్లగొండ అపర్ణ హాస్పిటల్ వారి సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం,ప్రధాన కార్యదర్శి మద్దిమధు, కార్యనిర్వాహక అధ్యక్షులు గుండ్లపల్లి వెంకన్న, కార్యదర్శి చింతపల్లి ప్రవీణ్,కోశాధికారులు సిలివేరు పరమేష్ ,బొడ్డుపల్లి శ్రీను,బొడ్డుపల్లి ఉపేందర్,సభ్యులు ఆవుల మహేష్, నిమ్మనగోటి శ్రీనివాసు,ఎరుకొండ వెంకటేష్,సిలివేరు రిశ్వంత్,యాదాసు రామ్,బోడిగె శ్రవణ్, కంబాలపల్లి ప్రవీణ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ నిర్మాణానికి భూమి పూజ

మునుగోడు,మేజర్ న్యూస్:



గ్రామాభివృద్ధికి విద్యా వనరులు ఎంతో కీలకం అని వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ మేఘా రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని కొంపల్లి గ్రామంలో నోష్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ (సిఎస్ఆర్ నిధులు) సహయంతో గ్రామంలో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి తన సోదరుడు వెదిరే విజేందర్ రెడ్డితో కలిసి ముగ్గు పోసి, భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం ద్వారా యువత తమ ప్రతిభను పెంపొందించుకొని, భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి గ్రామంలో చదువును, జ్ఞానాన్ని ప్రోత్సహించే వాతావరణం ఉండాలన్నారు. కొంపల్లి గ్రామంలోని విద్యార్థులు, యువకులు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు కూడా ఈ లైబ్రరీ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి పట్ల నోష్ ల్యాబ్స్ సంస్థ చూపిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.కొంపల్లి పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి, మాజీ సర్పంచ్ జాల వెంకన్న, గ్రామ పెద్దలు హనుమయ్య, అప్పారావు, బత్తుల శ్రీను, దాము యాదయ్య, భీముడు మల్లయ్య, సూర శంకర్, యాదయ్య, సంకు శంకర్, బాజా మనోజ్,జీడిమడ్ల దశరథ, సైదులు, మొగుదాల శంభు గౌడ్, ప్రసాద్, బోయపర్తి సురేందర్, గిరి, కృష్ణ, నరేష్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గోవిందు జంగయ్యకు పరామర్శ



**చింతపల్లి, మేజర్ న్యూస్ః**చింతపల్లి మండల రిపోర్టర్ గోవిందు ప్రసాద్ తండ్రి గోవిందు జంగయ్య అనా రోగ్యం కారణంతో ఐసియు లో గత 5రోజులుగా బి ఎన్ రెడ్డి. నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులేవరకొండ మాజీ శాసనసభ్యు లు రమావత్ .రవీంద్ర కుమార్ పరామర్శించారు.మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. జంగయ్య త్వరగా కోలుకోవాలని, భగవంతుని ఆశిస్సులు ఉంటాయని ఆయన ఆకాంక్షించారు

# బొమ్మాయి పల్లిలో ఐకెపి సెంటర్ ఏర్పాటు చేయాలి

## సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని బొమ్మాయి పల్లి గ్రామంలో ఐకెపి సెంటర్ ప్రారంభించాలి. అని సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి అనురాధ డిమాండ్ చేశారు భువనగిరి పట్టణంలోని 11వ వార్డు రైల్వే స్టేషన్ వద్ద రైతులు 20 రోజుల నుండి ఐకెపి సెంటర్ వద్ద రైల్వే స్టేషన్ దగ్గర వడ్లను ఆరబోసుకొని 20 రోజులు అవుతున్న అధికారులు గానీ కలెక్టర్ గానీ రైతుల ధాన్యం గురించి పట్టించుకోవడం లేదని మ్యాచర్ కూడా 14 రావాలని గతంలో మ్యాచర్ 20 పైన వచ్చిన కొనుగోలు ధాన్యాన్ని కొనుగోలు చేశారు ఇప్పుడు మాత్రం 14 వచ్చేవరకు ఆరబెట్టాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు ఈ అడపా తడప వర్షాల వలన ఎప్పుడు వర్షం వస్తుందో ఎప్పుడు ఎండ కొడుతుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు 20 రోజులనుండి రోజుకూలీలతో పాటు మేము కుటుంబ సభ్యులతో సహా ఆరబెట్టడం ఎండబెట్టడం ధాన్యాన్ని రాశులు పోసి అధికారులు ఎప్పుడు వచ్చి తూకం చేస్తారని ఎదురు చూస్తున్నారు రైతులు ఆరు కాలం కష్టపడి పండించిన పంటను సకాలంలో కొని వారికి మాట ఇచ్చిన ప్రకారము మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ తో కలిపి ధర ఇవ్వాలని రైతులు ఆమె అన్నారు రెండు రోజులలో ధాన్యాన్ని కొనుగోలు చేయని పక్షంలో ధాన్యాన్ని అంతా కలెక్టర్ కార్యాలయానికి తీసుకుని వస్తామని ఆమె అన్నారు చుట్టుపక్కల గ్రామాలలో అక్కడక్కడ ఐకేపీ సెంటర్లు ప్రారంభించి ప్రభుత్వం ఖరీదు చేస్తున్నట్లుగా పేపర్ల వార్త వరకే పరిమితం జరుగుతున్నది కానీ భువనగిరి మున్సిపాలిటీ ఏరియాలోని రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఐకెపి సెంటర్ ని వెంటనే ప్రారంభించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయా కృష్ణ పట్టణ కార్యవర్గ సభ్యులు బందల ఎల్లయ్య వనం రాజు కల్లూరి నాగమణి పట్టణ కమిటీ సభ్యులు వల్లందాస్ అంజయ్య పర్వత్ బాలకృష్ణ బండి రవి కడారి సత్యనారాయణ చిలుకూరి దానిరెడ్డి లక్ష్మారెడ్డి పర్వత్ కవిత బండి చంద్రకళ గంజి అండాలు తుమ్మ కమలమ్మ జిట్ట స్వర్ణలత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన.పోలేపల్లి యాదయ్య

**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:**



గుర్రంపోడు మండల బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులుగా ఎన్నికైన పోలేపల్లి యాదయ్యకు రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు రజక సంఘం నాయకులు మాట్లాడుతూ పోలేపల్లి యాదయ్య రాజకీయాల్లో అంచెలు అంచెలుగా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి బిక్షమయ్య, లాలయ్య,లింగయ్య, సత్యం, సైదులు, సైదులు, మల్లేషు, రమేష్, రమేష్, యాదయ్య, దుర్గరావు, ఆంజనేయులు, లింగస్వామి, శ్రీను, లింగస్వామి, మహేష్ , శేఖర్, భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నకిరెకంటి రాము రాష్ట్ర కమిటీ సభ్యులుగా బందెల బిక్షం

**రామన్నపేట, మేజర్ న్యూస్:**





గ్రామపంచాయతీ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన నకరేకంటి రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులుగా బందెల భిక్షం ఎన్నికయ్యారు. గత రెండు రోజులుగా మహబూబాద్ జిల్లా గార్ల మండలంలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న ప్రతినిధులు నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి హాజరైన ప్రతినిధి బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం నకిరేకంటి రాము యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగిస్తున్నారు. వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొనే సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని, సంక్షేమ ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఏకతాటిపై సిఐటియు చేసే పోరాటాల్లో మమేకం కావాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం


**నల్గొండ , మేజర్ న్యూస్:**



ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో " పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టపూరితమైన అడిక్వసి సమస్య పరిష్కారం " పై రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. నూతనంగా పదోన్నతి పొందిన ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు సన్మానం, నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా సర్వసభ్య సమావేశం " డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపా ధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి పెంట అంజయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ లు చాగంటి ప్రభాకర్ , సూర్యదేవర దానయ్య , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరసింహనాయక్ ,జిల్లా అధ్యక్షులు ఆరెకంటి వెంకటయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె విష్ణు , ఉపాధ్యక్షులు శ్రీపతి యాదయ్య , జిల్లా కార్యదర్శి దొడ్డి కైలాస్ , జిల్లా కోశాధికారి రాసమల్ల శేఖర్ , ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులుపాల్గొన్నారు.

## స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో ఆదివారం విశ్వేశ్వరుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు అర్చక స్వాములు స్వామివారికి పట్టు పితాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అష్టలక్ష్మి మండపంలో వేద మంత్రాలతోమంగళధ్వనుల మధ్య స్వామివారి నిత్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించారు అనంతరం స్వావి ు వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మృతిచెందిన స్నేహితుని కుటుంబానికి అండగా..!

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:**



వారంతా ఒకప్పుడు ప్రాణ స్నేహితులు. హత్నూర లో గల అంబేద్కర్ జూనియర్ కళాశాలలో కలిసి చదువుకున్న పూర్వపు విద్యార్థులు. తర్వాత ఎవరికి నచ్చిన రంగంలో వారు పయనించారు. అప్పటి స్నేహితుడు ఈద అజయ్ అనారోగ్యంతో మరణించారు. మరణ వార్త ఆలస్యంగా తెలుసుకున్న మిగతా స్నేహితులు దిగ్భ్రాంతికి గురై మర్రిగూడకు కదిలి వచ్చి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణమే స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలనుకుని లక్ష 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్యకు అందజేసి తమ స్నేహాన్ని చాటిచెప్పారు. మృతుడి పిల్లలు చిన్న వాళ్లు కావడంతో భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బాసిపాక శ్రీనివాస్, నకిరేకంటి ఉపేందర్, డాక్టర్లు గంధం నాగయ్య, చంద్రశేఖర్, రైల్వే ఇంజనీరు మల్లేష్, టీచర్లు తిరుపతయ్య, విజయేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు దశాబ్దాల కిందటే ఎమ్మెల్యేగా గెలిచినబీసీ బిడ్డ

**హాలియా, మేజర్ న్యూస్:**



బడుగు బలహీన వర్గాల చైతన్య దివిటీ, మూడు దశాబ్దల కిందటే ఎమ్మెల్యేగాగెలిచిబడుగుల జెండా ఎగరవేసిన బీసీ బిడ్డ దివంగత నేత కీర్తి శేషులు మాజీ శాసన సభ్యులు గుండెబోయిన రామూర్తి యాదవ్ అని ఎకె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ అన్నారు. ఆదవారం రామ్మూర్తి యా దవ్ విగ్రహావిష్కరణ తన సొంత ఊరు పెద్ద దేవులపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.

## సదర్ ఉత్సవంలో పాల్గొన్న బుర్ర నరసయ్య గౌడ్

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



పట్టణ కేంద్రంలోని కాముని కాంత కాలనీలో హిందు వాహిని జిల్లా అధ్యక్షులు కడారి శివ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళనంలో కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, పాల్గొని సదర్ ఉత్సవాలు నిర్వహించారు ఈ ఉత్సవాల కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ , మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ,భువనగిరి మాజీవార్డు కౌన్సిలర్ రత్తపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

# శుభాల మాసం.. కార్తీక మాసం

భారతీయ సంప్రదాయం ప్రకారం మాసాలన్నింటిలో కార్తీక మాసానికి చాలా ప్రత్యేకత ఉందని చెప్తారు. ప్రతి ఏడాది దీపావళి వెళ్లిన మరుసటిరోజు కార్తీక మాసం మొదలవుతుంది.చాంద్రమానం ప్రకారం శరదృతువులో వచ్చే రెండో మాసం ఇది. పౌర్ణమినాడు చంద్రుడు కృత్తికా నక్షత్రంలో సంచరిస్తాడు కాబట్టి దీనిని కార్తీకమాసం అని పిలుస్తారు.శివకేశవుకు ప్రీతిపాత్రమైన మాసం కార్తీకమాసం ఈ మాసంలో ప్రతిరోజూ విశిష్టమైనదే. కార్తీక మాసంలో దీపారాధన చేయడం ద్వారా సర్వపాపాలు హరించుకుపోతాయని ప్రజల నమ్మకం. సూర్యోదయానికి ముందే నదీస్నానం చేసి శివకేశవ పూజలు చేస్తారు. ఈ మాసంలో శివుడికి దీపారాధన చేసి పూజలు చేసిన వారికి విశేషమైన పుణ్యం లభిస్తుందిని.. తద్వారా ఈతి బాధలు తొలగిపోతాయని విశ్వాసం. అందుకే చాలా మంది శివ భక్తులు సాయంత్రం వేళ గుడిలో దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వల్ల జన్మజన్మల పాపాలు తొలగిపోతాయని విశ్వసిస్తారు.



తెల్లవారు జామునే నిద్రలేవడం. కతికా నక్షత్రం అస్తమించేలోగా స్నానమాచరించడం భోళాశంకురునికి నిత్యం రుద్రాభిషేకం చేయడం. మెడలో రుద్రాక్షలు, తులసీ పూసల్ని ధరించడం. ఒక్కపూట మాత్రమే భోజనం చేయడం వంటి సంప్రదాయాలను అచరించడం ఈ మాసం ప్రత్యేకత. కత్తికా నక్షత్రానికి అధిపతి అగ్ని, అగ్నికి మారుపేరు రుద్రుడు, విష్ణుప్రీతి కోసం ఈనెల రోజులు దీపారాధన చేయాలి. ప్రతీ ఆలయంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల శుభాలు కలుగుతాయి. పుత్రులు లేని వారికి పుత్రులు, దరిద్రులకు ధనం, పురుషులకు గృహాస్తులు, భోగమోక్షాలు లభించడంతో పాటు వానప్రస్థ ఆశ్రమాలలో ఉండే వారికి జ్ఞాన వైరాగ్యత, స్త్రీలకు మోక్షం కలుగుతుంది. కార్తీక మాసంలో ఫలాలు దానం చేయడం వల్ల అపమృత్యువు నశిస్తుంది. ప్రత్యేకంగా ఉసిరిక ఫలం దానం చేయడం ద్వారా సంతానం లేని స్త్రీలకు సంతానం కలుగుతుంది. శివపూజ చేయడం వల్ల నవగ్రహా బాధ నివరణ లభిస్తుంది. గుమ్మడి కాయ దానం చేయడంవల్ల యమదూతలు దూరంగా ఉంటారు. కార్తీక మాసంలో ఆవునెయ్యితో వత్తులు వెలిగించి ఆకుదోప్పల్లో ఉంచి నీటి ప్రవాహంలో వదలడం, కుమార్తెలకు వివాహాలు, కుటుంబ సభ్యులతో వనభోజనాలు, ఉసిరి, తులసి చెట్లకు పూజలు, విష్ణుమూర్తి కల్యాణం, నాగుపాములకు పూజలు, శ్రీసుబ్రహ్మణ్యస్వామికి పూజలు, దీపారాధన చేయడం





మహా మహిమోపితమైనది. ఇంటి ముందు ముగ్గులు పెట్టి తులసి చెట్టు వద్ద దీపం వెలిగించి గౌరీ పూజలు చేయడం వల్ల ఆర్థిక బాధల నుంచి విముక్తి కలుగుతుంది.ఇది శివకేశవులకు మరింత అభిమానమైన నెలని అంటారు.ఈ నెలలో వచ్చే సోమవారాలు,చవితి, ఏకాదశి, ద్వాదశి,పౌర్ణమి... అత్యంత పవిత్రమైనరోజులని భక్తులు నమ్ముతారు.ఇంకా ఈ మాసంలో స్నాన, దాన, జపాలు, పూజలు, ఉపవాసాలు, దీపారాధన, వనభోజనాలు చేయటం వల్ల అన్ని రకాల పాపాలు తొలిగి పోతాయని విశ్వసిస్తారు.

## దీపారాధన

కార్తీకమాసంలో దీపారాధన చేయడం వల్ల పుణ్యం లభిస్తోందని భక్తుల భావన. శివాలయా ల్లో గానీ, ఇంట్లో గానీ... ఉదయం, సాయంత్రం దీపారాధన చేస్తే దేవుడి అనుగ్రహం లభిస్తుంద ని, పాపాలు పోతాయని చెప్తారు. ఉసిరికాయ పైన ఒత్తులు వెలిగిస్తే మంచిదని అంటారు. అలా కుదరని వాళ్లు నువ్వుల నూనె, నెయ్యితో వెలి గించినా శుభం జరుగుతుందని అంటారు. ఇక కార్తీకమాసంలో సోమవారాలు, పౌర్ణమిరోజున శివాలయాలు భక్తులతో కిటకిటలాడతాయి.. దీపాలతో శివారాధన చేస్తే మోక్షం లభిస్తుందని నమ్మకం. కార్తీకమాసం నెలరోజులు శివాలయా లలో ఆకాశదీపాన్ని వెలిగిస్తారు. దీనిని ధ్వజ స్తంభానికి వేలాడ దీస్తారు కాబట్టి ఆకాశదీపం అని పిలుస్తారు. చిన్నచిన్న రంధ్రాలున్న గుండ్రని ఇత్తడి పాత్రలో నూనె పోసి దీనిని వెలిగిస్తారు. ఈ దీపం ఆకాశ మార్గంలో వెళ్లే పితృదేవతల కోసమని నమ్ముతారు.





## సోమవారాలు

కార్తీకమాసంలో సోమవారం చాలా పుణ్యఫ లమైందని శివపురాణం చెప్తుంది. చంద్రుడు సోమవారానికి అధిపతి. దేవతలలో మొదటి వాడైన అగ్ని, నక్షత్రాలలో మొదటిదైన కృత్తి కను అధిపతిగా చేసుకుని ఉంటాడు. అంటే సోమ వారం చంద్రుడు సంపూర్ణంగా ఈ నక్షత్రం మీదే ఉంటాడన్నమాట. శివునికి ఇష్టమైన సోమవారం చంద్రుడితో ముడిపడి ఉంటుంది. కాబట్టే కార్తీకమాసం లోని సోమవారాలకు అంత విశిష్టత!. సోమవారం రోజున వేకువజామునే నిద్ర లేచి సముద్రస్నానం లేదా నదీస్నానం చేసి దీపారాధన చేసి శివుడ్ని ఆరాధిస్తే గొప్ప ఫలం లభిస్తుందని శివారాధకులు చెప్తారు.

## కార్తీకమాస వ్రతం

కార్తీకమాసం శివ కేశవులు ఇద్దరికీ ముఖ్య మైంది. లక్ష్మీదేవికి విష్ణువు. పార్వతికి శివుడు కార్తీకమాస వ్రత మహాత్యాన్ని వివరించారట. ఆకాశ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో పార్వతీదేవి మానవులంతా కుల, మత, వర్ణ భేదం లేకుండా జరుపుకునే వ్రతం చెప్పమని అడిగిందట. అలాగే ఆ వ్రతం చేయటం వల్ల అష్టశ్వర్యాలు కలగాలని కూడా చెప్పిందట. అప్పుడు శివుడు ఈ వ్రతం గురించి వివరించాడని, ఇది స్కందపురాణంలో, ఉపపురాణంగా ఉందని అంటారు. అలాగే వశిష్ఠుడు జనకునికి ఈ వ్రత మహత్యం, విధానం గురించి చెప్పినట్లు పురాణాలు చెప్తున్నాయి. అందుకే కార్తీక మాసం హరిహరులకు మరింత ఇష్టమైంది.ఈ వ్రతాన్ని ఆచరించే వాళ్లు సూర్యోదయానికి ముందే నిద్రలేచి, ప్రవహించే నీళ్లలో స్నానం చేసి, తడిబట్టలతో గంగను, శివుడ్ని, విష్ణువును నీటితో ఆరాధించాలి.తర్వాత సూర్యుడికి నమ స్కరించి దేవాలయానికి వెళ్లాలి. దేవుడ్ని ప్రార్థించి పూజచేయాలి. తర్వాత అక్కడే ఉన్న ఉసిరి చెట్టుకింద కూర్చొని కార్తీక పురాణం చదవాలి. సాయంత్రం సంధ్యావం దనం తర్వాత దీపారాధన చేయాలి. దేవునికి నైవేద్యం పెట్టి ఉపవాసాన్ని ముగించి ప్రసాదాన్ని తినాలి. దీనివల్ల అన్ని రకాల పాపాలు పోయి మోక్షం సిద్ధిస్తుందని భక్తులు నమ్ముతారు.

## దానం

కార్తీకమాసంలో చేసే దానంవల్ల సర్వశుభాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఈ రోజుల్లో చేసే ఏ దానమైనా మంచిదేనట. దీపం, బంగారం, నవ ధాన్యాలు, అన్నం, మంచం... ఇలా ఏదైనా దానం ఇవ్వటం ఆచారంగా వస్తోంది.

## వనభోజనాలు

కార్తీకమాసంలో వనభోజనాలు మరో ప్రధాన మైన ఆచారం. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఈ మాసంలో పౌర్ణమి రోజు వనభో జనాలు చేస్తారు. ఉసిరి చెట్టుకిందే భోజనం చేస్తారు.

ఎందుకంటే..! ఉసిరి చెట్టునీడ ఆరోగ్యా నికి మంచిది. అరటి ఆకులో భోజనం చేయడం సంప్రదాయంగా వస్తోంది. వనభోజనాల వల్ల కుటుంబానికి మేలు జరుగుతుందని కూడా అంటారు.మానవుడు సంఘజీవి కాబట్టి ఇలాంటి సామూహిక కార్యక్రమాలు మానసిక, భౌతిక జీ వితానికి ఉపయోగపడతాయి. సంతోషాన్ని కలి గిస్తాయి. ఇక బంధువులు, స్నేహితులతో కలిసి వనభోజనాలకు వెళ్లడం వల్ల మనుషుల మధ్య ఆత్మీయతలు, అభిమానాలు పెరుగుతాయి.

# జాబ్ మేళాలో 3540 మందికి ఉద్యోగాలు

## ఈ ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిదే టిపిసిసి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి. అజీజ్ పాషా

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్**



హుజూర్‌నగర్‌లో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 3540 మందికి ఉద్యోగాలు లభించాయని, ఇంత పెద్ద జాబ్ మేళాను నిర్వహించిన ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిదేనని టిపిసిసి మాజీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యువతకు ఉద్యోగ,ఉపాధి, కల్పించాలని లక్ష్యంతో శనివారం హుజూర్ నగర్ పట్టణంలోనిర్వహించిన మెగా జాబ్ మేళా లో వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైన యువతి యువకులకు ఈసందర్భంగా ఎండి.అజీజ్ పాషా, ఆయా కంపెనీల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఉద్యోగ నియామక పత్రాలు యువతీ యువకులకు అందజేయడం జరిగింది .ఈ సందర్భంగావారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాతమంత్రి ఉత్తమ్ నిరుద్యోగ సమస్యను కొంత మేరకు తగ్గించాలని ఒక మంచి కృషి,లక్ష్యంతో ఆయన ప్రారంభించిన ఈ జాబ్ మేళా సుమారు 200 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 3450 మంది యువతి యువకులకు ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని వారన్నారు...ఈ జాబ్ మేళా ప్రోగ్రాం ని సృష్టించిన మంత్రి ఉత్తమ్ కి యువతి యువకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మెట సుబ్బరాజు,జక్కుల మల్లయ్య,బొడ్డు గోవిందరావు,కోల మట్టయ్య, బెల్లంకొండ వెంకటనారాయణ ,మేళ్లచెరువు మొక్కంటి,ఉప్పల వెంకటేశ్వర్ల,శకుంతలా రెడ్డి,దేవరం అనిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు

**చివ్వెంల,మేజర్ న్యూస్ః**



అకాల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి పంటను ఐకెపి కేంద్రాలకు తరలించి రాసులుగా వేసారని, పట్టాలు కప్పినప్పటికీ భారీ వర్షాలతో గాలులు వీచి పట్టాలు ఎగిరిపోవడంతో ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు. ఐకెపి కేంద్రాలలో సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం అన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదుఅని అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని, రైతులకు కనీసం పట్టాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకో ని ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి. లేనిపక్షంలో రైతులతో నిరసనలకు దిగే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సమా వేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఇట్టమల్ల స్టాలిన్, మండల కమిటీ సభ్యులు బొప్పని సులేమాన్, బచ్చుల కూర రామ్ చరణ్, కొల్లూరి బాబు పాల్గొన్నారు.

## సుజాత కుటుంబానికి ఆర్థిక సహాయం

**వలిగొండ మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న పోలేపల్లి సుజాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొట్టడంతో చనిపోవడం జరిగింది వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జ్యోతి వైద్య సిబ్బంది ఆదివారం ముత్తురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి 25వేల రూపాయలు నాగారం నుండి 13వేల రూపాయలు గొల్లేపల్లి నుండి 7500 నెమలీ కాలువ నుండి 3000 రూపాయలు ఎం.ఎల్.హెచ్.పి నుండి1500 రూపాయలు మొత్తం 50వేల రూపాయలు మృతురాలి కుమారులకు దశదినకర్మ సందర్భంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కట్ పల్లి వైద్య సిబ్బంది వివిధ గ్రామాల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కోప్ సంస్థ కృషి అభినందనీయం -ఎంఈవో ఎలికట్టే గురువారావు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



బాల్యవివాహలు,బాలకార్మిక నిర్మూలన, విద్యార్థుల పునఃప్రవేశం వంటి సామజిక కార్యక్రమలు అభినందనియమని మండల విద్యాధికారి ఎలికట్టే గురువారావు అన్నారు.మండలం వ్యాప్తంగా స్కోప్ స్వచ్చంద సంస్థ నిర్వహిస్తున్న పలు సామాజిక కార్యక్రమలపై మండల విద్యాధికారి ఎలికట్టే గురువారావుకు, ఆ సంస్థ మండల కోఆర్డినేటర్ వి నర్సింహా రాజు ఫైల్ అందించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహలు,బాలకార్మిక నిర్మూలన, విద్యార్థుల పునఃప్రవేశం వంటి కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు ఆయనకు వివరించారు.ప్రజల్లో చైతన్యం కల్పించే దిశగా సంస్థ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో కార్యక్రమలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ప్రథమ బహుమతి పొందిన ఎర్ర హరికృష్ణ

**తుంగతుర్తి మేజర్ న్యూస్**



గజ్వేలు లో జరిగిన సాహిత్య సాంస్కృతిక రచన పోటీలలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఎర్ర హరికృష్ణ ప్రథమ బహుమతి గెలుపొందినారు. గజ్వేల్ లో జరిగిన సంచార జాతుల సమరసత ఉత్సవంలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన జానపద కళాకారులు పాల్గొని ప్రదర్శనలని ఇచ్చినారు. ఈ కార్యక్రమానికి ముందుగా నిర్వహించిన సాహిత్య సాంస్కృతిక రచన పోటీలలో భాగంగా అమ్మ ఓ భారతమ్మ అనే ఒక గేయానికి ఉత్తమ గేయ రచయితగా డాక్టర్ ఎర్ర హరికిషన్ ఎంపిక అయ్యారు. వీరికి కార్యక్రమ నిర్వాహకులు ప్రథమ బహుమతిగా 2500 నగదును జ్ఞాపికను అందిస్తూ శాలువాలచే ఘన సన్మా నం నిర్వహించడం జరిగింది.

## మన్ కీ బాత్ కార్యక్రమంను వీక్షించిన బిజెపి నాయకులు

**మోత్కూర్, మేజర్ న్యూసః**



మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీలోని బూతు నెంబర్ 7 లో బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడ మంజులా రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 127 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బూత్ అధ్యక్షుడు మేరీ శ్రీనివాస్ ఇంటిలో వీక్షించారు. భారతదేశ గొప్ప గిరిజన నాయకులైనటువంటి కొమరం భీమ్ గురించి, నైజాం నిరంకుశత్వాన్ని అణిచివేసినటువంటి సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి ప్రజలకు వివరించడం జరిగిందని, మన భారత సైనికుల స్థైర్య, ధైర్య, సాహసాల వలన ఆపరేషన్ సింధు విజయవంతమైందని నాయకులు కొనియాడారు. 1,3,5,6,11 బూతులలో కూడా వీక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, పట్టణ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎడ్ల రాము,పట్టణ ప్రధాన కార్యదర్శులు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, తీగల శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## రోడ్డుపైన చేపల వ్యాపారుల న్యూసెన్స్

**చింతపల్లి, మేజర్ న్యూసః**



చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని సాగర్ హైవే పైన దుకాణాల మధ్యల చేపల వ్యాపారులు వ్యాపారాలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వ్యాపారస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ అంతరాయంతో పాటు, చాపల వ్యర్థాలుషాపుపక్కన వేయడంతో వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీస వారు, గ్రామపం చాయతీ వారు కలగజేసుకొని తమ సమస్యను పరిష్కరించాలని వ్యాపారస్తులు కోరారు.